"ఒరేయ్, నువ్వెన్నయినా చెప్పరా నేను మటుకు వినిపించుకునేది లేదు" అని, ఒక్క పాటుతో నేను గంటన్నరనించీ—అంటే తొంభై నిమిషాల నించీ వాగుతున్నదంతా తీసిపారేశాడు, మా ప్రియతమ స్నేహరాజం, రంగనాథరావు.

"రంగం ! నీ ఇదేం బాగులేదురా. ఎప్పుడూఅమ్మాయిలూ, ప్రేమ అంటూ యిదవుతావ్.నువ్వయ్యేదే కాకుండా నన్ను కూడా నీ ప్రేమ పిచ్చితో బోరుకొడుతున్నావ్"

# సెకెన్లో లవ్

ముక్తపాటి కృష్ణమూర్తి




"అయినా, నీ పిచ్చిగానీ ఇదంతా ఎందుకొచ్చిన గొడవ చెప్పు. సంవత్సరంనుండీ ఇదే గోలాయె. పట్టుమని ఒక్క అమ్మాయినైనా ప్రేమించావా ? వాడు చూడు—ఆ వెంకట్రావుగాడు—నీలాగా పబ్లిక్ అయ్యాడా ! గుప్‌చుప్‌గా ఆ అరుణను ప్రేమించేసి, నెల తిరక్కముందే పెళ్ళాడేశాడు. అలా ఏమన్నా నువ్వూ ఏడువ్. నేనూ శభాష్ అంటా."

అనే నా సలహానూ, తద్వారా నన్నూ కించ పరుస్తున్న వాడిని చూస్తూ వూరుకోలేకపోయాను. గట్టిగా ప్రశ్నించాను — 'ఏం చేస్తావో చెప్పి ఏడుద్దూ.'

దీపంకేసి చూస్తూ అన్నాడిలా : "మధూ ! నీ కో విషయం చెప్తాను. మరెవ్వరితోనూ చెప్పవు కదా ?"

"వూహూఁ నీమీదొట్టు" అన్నాను.

"మరే .... మరి .... ఒరేయ్ మధూ ! నేనే ..."

వాడు అసలు విషయం ఏమిటో చెప్పకుండా నీళ్ళు నమలటంతో నాకు చిర్రెత్తుకొచ్చింది.

"వూ .... నువ్వు ?"

"మన ఆఫీసు ప్రక్కనే టైపు ఇన్‌స్టిట్యూట్ లేదూ—దాంట్లో టైపూ, షార్టుహేండూ నేర్చుకుంటూందే—ఆ అమ్మాయి .... "

నాకు కళ్ళు గిర్రున తిరిగాయి ఆ అమ్మాయిని తల్చుకోగానే. సినిమాల్లో హీరోయిన్ వేషం కోసం నానా అవస్థా పడి, కొన్ని రోజులు బెట్టుపోయినా, చివరకు రామాయణ భారత కథల్లో తాటకీ, హిడింబీ వగైరా రోల్సుకు అంగీకరించే తరహా మనిషి ఆమె. కుర్చీలో కూలపడ్డాను లోపలకు గాలి పీల్చుకుంటూ.

"ఆ అమ్మాయి కాదురా. ఆ అమ్మాయితో కలిసి బస్సెక్కుతుందీ—ఆ అమ్మాయి—!"

'ఆ అమ్మాయా !' అన్నా ఆవులిస్తూ. అవున్నాడు. ఆ అమ్మాయి వర్ణించలేనంత అందంగా

టా! నా ప్రేయసిని గురించి
నోరు చప్పరించుకుంటావ్—నా
''

వదనం చూస్తే నాకు జాలివేసి,
, అందమైన వస్తువులను తలుచుకో
నో అలవాటు. ఏమనుకోకు. నీకు
ంత మిత్రద్రోహిని కాబోను. ఇంకె
' అనను.
న్ని చెప్పినా
గానం తీర

రంగం!
తో ఎప్పు-
డావురా?''
లాసార్లు.''
ఏ ము ని

జ్ఞాపకం

హానగరంలో
ఉంటోందో
?''
కేసి అను
గా కా డు.
ముకురా నీకే

కో ఒట్టు
పుందికాదు.
న స్నేహం
రా. అ

రంగనాథం దీక్షే ఫలించి ఆమె ఇంటికి వెళ్ళగలిగాడు.
అతడు చెప్పిన గుర్తుల ప్రకారం వచ్చిన మధూకు అక్కడ
కనిపించిందీ, వినిపించిందీ ఎవరికైతే మాత్రం...కలిగించవూ!!



బస్సు బయలుదేరింది. ఆచార్యులు మోచేత్తో మా రంగం పొట్టలో పొడిచి, సైగ చేశాడు. వెంటనే మావాడు లేచి నిల్చుని 'కూర్చోండి' అన్నాడు.

'థాంక్స్' అంటూ కూర్చుంది. ఫర్వాలేదు, గిర్వాలేదూ ఏమీ అనకుండా. నావంక దీనంగా చూశాడు రంగం. కళ్లతో ధైర్యం చెప్పాను.

ఆచార్యులు ఓరగా అమ్మాయి మొహంకేసి చూశాడు. వెంటనే రంగం నా కాలు తొక్కాడు, ఏడుపు మొహంతో.

ఆచార్యులు నాకేసి చూడగానే కన్ను గీటి సైగ జేశాను. నె చెప్పింది అర్థం చేసుకున్నాడల్లే ఉంది, లేచి నిల్చుని—'ఈ స్టాపులో దిగిపోతాను. మీరు కూడా కూర్చోండి' అనేసి ముందు నడిచాడు.

రంగనాథం తడబడ్డాడు. నేనే వాడి భుజం పట్టుకు కూర్చోబెట్టాను. ఆ అమ్మాయి చూసింది వాడిని. రూంలో వేసిన రిహార్సల్‌లో లాగే నవ్వాడు చిరునవ్వు. అమ్మాయి మొహం త్రిప్పుకుంది.

మేము ఇక ఫర్వాలే దనుకుని, దిగిపోయాం. మా ఆఫీసు స్టాపు దగ్గరకు జేరి వాడి రాక కోసం ఎదురుచూడ సాగాము.

ఆరుగంట లైంది. వాడింకా రాలేదు.

"ఇలా అయితే మన్ని వా డివ్వాళ సినిమాకు తీసుకు వెళ్లినట్లే—" ఆచార్యులు నిరాశపడ్డాడు.

మరో అరగంట గడిచింది.

"ఒరే మధూ ! మాటలు ఫలించి, వాళ్ళు ఏదన్నా సినిమాకు చెక్కేశారేమో ?—" ఇది రమేష్ అనుమానం.

నిజమే ననిపించింది. 'అయితే ఏమిటి చేద్దాం' అన్నమీమాంసలో పడ్డాం.

ఇంతలోకే ఒక బస్సు వచ్చి ఆగింది. అందులోంచి పెసరపచ్చడి తిన్నవాడిలాగా మొహం పెట్టుకుని దిగాడు, రంగనాథం. ఆ ఆకారం చూడగానే నాకు కన్నీళ్లపర్యంతం అయింది. ఏమైంద నడిగా.

"ఒరేయ్ ! మీరు దిగిపోయాక, ప్రక్క స్టాపులోనే ఓ ముసిలి ఆంగ్లో ఇండియన్ బస్సెక్కిందిరా. అసలే అమ్మాయి ప్రక్కన కూర్చున్నానాయిరి .... అంతా నాకేసి చూశారు. ఇక లేవక తప్పిందికాదు. దానివలన అంతా వ్యర్థమయిందిరా" చెప్పాడు రంగనాథం.

స్నేహితు లందరూ దీర్ఘాలోచనా నిమగ్నులయ్యారు. అంతలో ఒక చెయ్యి పైకెత్తి తనకేదో తట్టినట్లు ఫీలయ్యాడు సూర్యం.

"రంగం ! నువ్వు లేచేప్పుడు నీకేసి చూసిందా ఆ అమ్మాయి ? చూస్తే నిన్ను ప్రేమించినట్లే లెక్క. 'నువ్వు దిగిపోకు .... నీతో మాట్లాడటానికి సిగ్గుగా ఉందీ .... ఈ స్టాపు దాటాక పలకరిస్తానూ—' అని ఆ చూపుల అర్థం."

"లేదురా, అంతకు క్రితం చూసిందేమో గాని, ప్రక్కన కూర్చున్న దగ్గర్నుంచీ అసలు చూడనే లేదురా. రోడ్డుమీద ఏదో పోగొట్టుకున్న దానికి మల్లే వెదుకుతూ ఎక్కడకో చూస్తుంది ...."

"ఆ !—చెదిరిన కళ్లతోనేనా ?" ఈసారి ఆచార్యులు.

"అవున్నా."

"అయితే ఆ అమ్మాయి నిన్ను ప్రేమించినట్లేరా. ఆ చూపుల కర్థం—'నువ్వు దిగిపోయావంటే, మరో మగా డెవడైనా నాతో కూర్చుంటాడు—నే నా స్థితి భరించలేనూ—దిగిపోకుమా' అని చెప్పా లనుకుంటూ, సముద్ర కెరటాల్లా ముంచుకొస్తున్న సిగ్గుకు లోబడి, మాట్లాడలేక, అట్లా చూసుంటుంది."

"ఆపండ్రా మీ గోల !—" అని నేను కసరుకోగానే వాళ్ళందరూ పకపకా నవ్వటం ప్రారంభించారు.

వాళ్లు ఇందాక చెప్పినదంతా నిజమేనని నమ్మిన రంగం మొహం చిన్నబోయింది. తల నొప్పిగా ఉందని చెప్పి చకచకా నడిచి వెళ్లిపోయాడు అక్కడినుండి.

ఆ రాత్రి భోజనం చేశాక, రంగనాథం ఇంటికి వెళ్లాను. గేటు దగ్గర వాళ్ల నాన్నగారు ఎదురైనారు పక్కింటికి చదరంగం ఆండటానికి వెళ్తూ. ఆయనొక రిటైర్ 'డిప్టీ కలెక్టర్'.

"ఏమోయ్ మధూ ! వారం పది రోజుల్నించి మా రంగం అదోలా ఉన్నాడు. ఏమిటి సంగతి ?"

"ఏమోనండి నాకూ తెలియదు." తప్పించుకున్నాను.

ఆయన ఆలోచించుకుంటూ 'లోపల ఉన్నాడ'ని చెప్పి వెళ్లిపోయారు. నేను సరాసరి వాడి గదిలోకి వెళ్లాను.

మంచంమీద బోర్లా పడుకుని తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. తలెత్తి చూశాడు నన్ను.

"ఎలా ఉంది తలనొప్పి ?"

"అసలేమీ లేదురా. వాళ్ల నొదిలించుకోవాలని అలా చెప్పా. అంతే" అంటూ లేచి కూర్చున్నాడు.

"వరేయ్, మధూ ! సినిమాకు పోదామా ?" సరేనన్నా. బయలుదేరాము. సినిమా బోర్డులకు ప్రక్కగా 'బాక్సింగ్ పోటీలు' అన్న ప్రకటన చూసి, దానికి వెళ్దామనుకున్నాం. ముందు ముందు ఈ ప్రేమ వ్యవహారాల్లో ఎవరన్నా విలన్లు ప్రవేశిస్తే .... చూసింది ఉపయోగపడుతుంది.

బాక్సింగ్ స్టేడియంలో కెళ్లగానే తెలిసింది, మొదలుపెట్టి పది నిమిషా లైందని బొంబాయి ఛాంపియనూ, మద్రాసు ఛాంపియనూ కొట్టుకుంటున్నారు.

కొంత సేపటికి గంట కొట్టారు. రెండో రౌండు 'డ్రా' అయిందన్నారు.


ఉన్నట్టుండి మావాడి కళ్లల్లో హఠాత్తుగా వేయి ట్యూబులైట్లు జిగ్గున వెలిగాయి. 'రింగ్ సైడున' ఆ అమ్మాయి. మద్రాసు ఛాంపియన్‌తో మాట్లాడుతోంది నవ్వుతూ. ఛాంపియన్ కూడా నవ్వుతూ ఏమిటో అంటున్నాడు.


"ఒరేయ్, చూశావురా !" అన్నాడు తల పట్టుకుంటూ, రంగం. మావాడి గుండెల్లో అగ్ని పర్వతం గుప్పున రగిలినట్లుంది !

మా రంగం గాడికి సంప్రాప్తించిన ఆ విలన్‌ను కళ్లారా చూస్తూంటే నా కాళ్ళల్లో 'చచ్చుత్వం' ప్రవేశించింది. నిల్చోలేక కుర్చీలో కూలపడ్డాను. అటువంటి విలన్‌తో ఎలా చచ్చేదీ—పోనీ, నలుగురైదుగురం కలిసి తందామన్నా, ఆ ఛాంపియన్



మీ అందానికి
గ్లోరియా అనే సౌందర్యపోషక ద్రవం, ముదిరూపును పోగొట్టి మీ ముఖానికి, చక్కని లేతదనాన్ని కాంతిని తెచ్చును మొటిమలు, మచ్చలు ముడుతలు, ఎండకువచ్చిననలుపును బోగొట్టి, ముఖాన్ని తెలుపుచేసి మీఅందాన్ని రోజు రోజుకి ఎక్కువ చేయును మొదటి పూతలోనే కొంత అందము వచ్చును. వాడిచూస్తే విడువరు అన్నిషాపులలోను దొరకును.
జనితా ప్రొడక్ట్సు, ఏలూరు, (ఆంధ్ర)
దుర్గా ప్రాసెస్

హోమ్ సినీప్రొజకర్ 15రు/లకే

ఆధ్భుతమైన గృహవినోద సాధనము
కల్పన, సాహసము, అద్భుతముగల సన్నివేశము లెన్నో యీ ప్రొజకరుతో మీ యింటియందే చూడండి. ఇది టార్చితో లేక ఎసి/డిసి ఎలెక్ట్రిసిటితో పనిచేయును. ఉపయోగించదగు ఫిల్ము 35 ఎం.ఎం. బొమ్మలు తెరపై సజీవము గా పలురంగులలో నటించును. మీకు ఆశ్చర్యము కలుగును అనేకులు ఆకర్షింపబడుదురు. ధర రు 15/- 40 అ॥ ఫిలిం 4' × 3' సైజు స్క్రీను. దాని పనిచేయించే విధము, ఫిలిములపట్టి ఉచితం. పోస్టేజి రు 4-50 అదనం. డీలక్సు స్పెషల్ ప్రొజక్టర్ ధర రు 25/- 60 అ॥ ఫిలిం & 4' × '3 సైజు స్క్రీను. దాని పనిచేయించే విధము, ఫిలిములపట్టి ఉచితం. పోస్టేజి రు 5 అదనం. అందరు కోరుచున్నారు! నేడే ఆర్డరు పంపండి.
HOLLYWOOD CINEMA CORP. (Regd.)
2194 Kalyanpura, Turkman Gate, (12
DELHI-6.

హెడంజా


మూల వ్యాధులకు.
ప్రతి చోట దొరుకును



SEENU & CO., GRAMS 'ORCAS' (ESTD 1946) PHONE 55357
28, THANDAVARAYA GRAMANI STREET, MADRAS 21.
(ADVT PERMITTED UNDER G O MS NO 1121 HEALTH)



రెమి హాస్యనాటకం—ప్రతి శుక్రవారం రేడియో సిలోన్—41.75 మీటర్ల మీద సా॥ 6-30 నుండి 6-45 గంటల వరకు వినండి.


# డి కెప్షిలవ్

వెధవను చూశాక మావా ళ్ళెవరూ ముందుకు రారు. ఇప్పుడేం చెయ్యాలి?

గంట కొట్టగానే రంగం నా ప్రక్కన కూల పడ్డాడు దిగాలుపడి. వచ్చిన దగ్గర్నుంచీ ప్రాంతీయాభిమానంతో మద్రాసువాడు గెలవా లనుకుంటున్న మేము, వా డెప్పుడు తన్నులు తింటాడా, చూసి ఆనందిద్దామా అని ఆశగా చూడసాగాం.

'వాడి కాలో, చెయ్యో హఠాత్తుగా వూడిపోగూడదూ' అనుకున్నాను మనసులో. మా ఖర్మ కాలి, ఆ బొంబాయివా డెవడో ఈసారి వర్తి చవక్కై కూర్చున్నాడు. నాలుగో రౌండులో మరి లేవకుండా హాయిగా పడుకున్నాడు. మద్రాసువాడే గెల్చాడు.

రంగం మొహం ఎర్రగా కందిపోయింది. విలన్ చేతుల్లో దెబ్బలు తిన్నవాడి లాగే! ఆ అమ్మాయీ వాడూ కలిసి సంతోషంతో ఎగురుతూ వెళ్లి పోతున్నారు.

మేమూ రోడ్డుమీద కొచ్చాము ఇంకా అక్కడ ఉండటం యిష్టంలేక.

ఆ విలన్‌తో మరో యిద్దరు ఫ్రీ స్టయిల్ కుస్తీ ఛాంపియన్లు కలిశారు. 'చెల్లాయ్ తొందరగా ఎక్కు. బజారులో చిన్న పనుంది' అంటున్నాడు మద్రాసుఛాంపియన్. కారు వెళ్లిపోయింది.

మా రంగం ఎగిరి గంతేశాడు. ఒక్కసారి పగలబడి నవ్వాడు ఎదురుగ్గా ఉన్న మద్రాసు ఛాంపియన్ ఫోటో నొకదాన్ని చూసి.

"ఒరేయ్—రంగం ! బ్రదరంటే మాటలా. అందులోనూ బాక్సింగ్ ఛాంపియన్. ఏమాత్రం నీ సంగతి తెలిసినా, ఏ ఎముక కా ఎముక ఏరి పారేస్తాడు, జాగ్రత్త. వంకాయ బజ్జీలా నమిలేస్తాడు."

ఐదు నిమిషా లాగి మళ్లీ అన్నాను. 'ఆ అమ్మాయిని గూర్చి ఇంత చెడుగా తెలిశాక, ఇక గత్యంతరం ఏముంది నీ ప్రేమను త్యాగం చెయ్యక—"

"మధూ ! నువ్వేనా ఈమాట లనేదీ !! ఆ అమ్మాయి రూపాన్ని నా హృదయ కుడ్యాలపై అనేకచోట్ల వివిధభంగిమలలో ముద్రించి, నా ప్రణయసామ్రాజ్యాధిదేవతగా ఆరాధిస్తున్నానే. నా సర్వం అనుకుని ఆశ పడుతున్నానే. అటువంటి ఈ ప్రపంచంలోనే సరిసాటి లేని నా మధురమైన పవిత్రప్రేమకు కర్కశంగా సమాధి కట్టమంటావా ? ఎలా త్యాగం చెయ్యనూ ? ఎవరికోసం—ఎందుకూ—"

మావాడు నాటకాల్లో వేషాలు కడ్తుంటాడు లెండి.

"త్యాగం చెయ్యక ఏం చేస్తావురా ? వాళ్లేమో దుక్కల్లాగా, 'కరకరకర తింటారా నిన్ను. కోసుకు నములుకు తింటార్రా' అన్న సుందోప సుందుల్లా వున్నారాయె. మనమేమో గాలికి రాలిపోయిన తోటకూర కాడలకన్నా అధ్వాన్నంగా—"

అమ్మాయి నా చెల్లెలు లాటిది. సరేనా ?"

వాడు ఈసారి హాయిగా నిట్టూర్చాడు.

"రంగం ! ఆ అమ్మాయినైతే గాఢంగా ప్రేమించెయ్. నాకూ అభ్యంతరం లేదు. ఇంతకూ, ఆ అమ్మాయి కులం ?"

"మనదే లేరా."

"జన్మస్థలం ?"

"అవన్నీ మన కెందుకురా ! ఆ అమ్మాయి హృదయం కావాలి గాని." చిరునవ్వు నవ్వాడు, మీసంమీద చేయి వేసుకుంటూ.

"కావాలిరా. అన్ని వివరాలు కావాలి. రేపు సినిమాటల ప్రేమ 'సక్సెస్' అయితే ఘాటుగా ప్రేమలేఖ వ్రాయొద్దూ ? అప్పుడు వాటిని ఉపయోగించి రాసెయ్యాలి. అర్థమైందా ?"

"అయితే—ఈరాత్రి కనుక్కుంటాలే."

"రంగం ! నిజమేరా—? అప్పుడే రాత్రిళ్లు కలుసుకోవడం వరకూ వచ్చిందీ మీ ప్రణయం ! ఇంక ప్రేమలేఖలు దేనికీ—నాతో చెప్పనే లేదేమిరా"

"నీదంతా వట్టి చాదస్తంరా. ఆమెను నే కలుసుకునేది రాత్రుళ్లు కలల్లో. తెలిసిందా ?"

నేను గట్టిగా ఆవులించాను. ఐదు నిమిషాల పాటు నిశ్శబ్దంగా ఉండిపోయాము.

నేనే మొదలెట్టాను. "రంగం ! ఇంతవరకు జరిగిందేదో జరిగిపోయింది. నీ ప్రేమ జాడ్యం అందరికీ తెలియటం, మన ఆఫీసరు నిన్ను మొత్తగా తిట్టి వార్నింగు ఇవ్వటం—ఉత్తి పుణ్యానికే అనుకో. అన్నీ మర్చిపో. ఏ అమ్మాయితోనూ మాట్లాడే దమ్ములు లేకపోయినా, ఎవ్వరినీ ప్రేమించకపోయినా — నీ చేష్టలవలన చెడ్డపే రొచ్చేసింది. ఎలాగూ వచ్చింది కనుక, దాన్ని మరికొంత కాలరే ఆట్టే పెట్టుకో.".

"ఆ బస్సు అమ్మాయి నీకు తగిన జోడీ." ప్రోత్సహించాను.

"బాగానే వుందిరా నువ్ చెప్పింది. థాంక్స్. కాని, ఆ ప్రేమించడమే ఎలా అని ?" క్వశ్చెన్ మార్కు మొహంతో అడిగాడు.

"అమాత్రం తెలియకుండా ఎందు కీ వూబిలో దిగబడ్డావురా నా చిట్టి తండ్రీ ! హాయిగా ఇంగ్లీషు సినిమాలు చూసుకుంటూ ఇంట్లో కూర్చో— లవ్ చేయడం చాతవుతుంది—"

"మరేం చెయ్యమంటావ్ ?"

"నే చెప్పినట్లల్లా చేస్తావా ?" అడగ్గానే గంగిరెద్దులా తలూపాడు.

"అయితే విను ! మన ముందు స్టాపులో మనమంతా బస్సెక్కుతాం. మనవాళ్లందర్నీ పిలిచేద్దాం బస్సులో ఖాళీ లేకుండా కూర్చుంటాం. మన ఆఫీసు స్టాపులో ఎక్కువమంది బస్సు దిగిపోరు. అవునా !

"ఆ అమ్మాయి బస్సు ఎక్కుతుంది. నువ్వు లేచి నిల్చుని ఆమెకు కూర్చునేందుకు జాగా ఇస్తావ్. ఆ అమ్మాయి 'ఫర్వాలేదు. కూర్చోండి' అంటుంది. నువ్వు తిరిగి 'కూర్చోండి. ఫర్వాలే' దంటావు. ఆ అమ్మాయి కూర్చుంటుంది.

"ఆమె ప్రక్కనే కూర్చున్న మనవా డొక్కడు మళ్లీ స్టాపులో దిగిపోతాడు. ఆమె నిన్ను కూర్చోమంటుంది. నువ్వు చిరునవ్వుతో కూర్చుంటావు. 'ఏం చేస్తున్నార'నడుగుతుంది. 'మీ పేరం'టుంది. ఇంకా ఏమేమో అడుగుతుంది. నువ్వు నీకు తోచినట్లుగా జవాబు లిస్తావు.

"నువ్వు తిరిగి ఆమెను అవే ప్రశ్న లడగాలి. ఆమె జవాబు లిస్తుంది. అలా మీ మొదటి పరిచయం 'కట్' అవుతుంది. ఎలా ఉంది నా ఐడియా ?" నిజంగానే ఓ సినిమా డైరెక్టర్ ఫోజు విసిరాను. నన్ను కావిలించుకున్నంత పని చేశాడు, రంగం.

"ఒరేయ్. ఇంత ఐడియా తెలిసిన నువ్వు ఇన్ని రోజులూ నాకు చెప్పనేలే దేమిరా ? అయితే ఎప్పుడు షూటింగ్ ?"

"ఆగాగు. తొందరపడకు. కొన్ని రోజులపాటు నువ్వామె కళ్లల్లో పడాలి. అందుకోసం మన బస్సు స్టాపులో ఆమె వచ్చే సమయానికి ఏదో బస్సుకోసం వెయిట్ చేస్తున్నట్టు నటిస్తూ నిల్చునుండాలి. ఆమె కళ్లను ఆకర్షించ గలిగితేనే తరువాతి కాల్ షీటు."

వాడు భుజా లెగరేశాడు. తన బట్టలబీర్వాకేసి చూస్తూ. తర్వాత వాడు అందించిన నిప్పుతో సిగరెట్టు వెలిగించుకున్నాను.

పది రోజులు గడిచాయి. అంతా అనుకున్నట్టే అయింది.

"మధూ ! ఇక రెండవసీను ప్రారంభిద్దామా ?" అన్నాడు రంగనాథం, మా ఫ్రెండ్స్ యూనియన్ జనరల్‌బాడీ మీటింగుకు ప్రారంభోత్సవం ఎట్లా జరపాలో తెలియక పది రూపాయల ఖర్చుతో ఓ చిన్న పార్టీ ఇచ్చి స్నేహితుల్ని ఇంటికి తీసుకొచ్చాడు రంగనాథం. ఆనాటి సభకు చైర్మనును—మొదలెట్టాను : "డియర్ ఫ్రెండ్స్ ! మన రంగనాథం మీతో అసలు విషయం చూచాయగా చెప్పేవుంటాడు—"

అప్పటికి గంటనుంచి హుస్కుతో బాధ పడుతున్న సూర్యానికి కోప మొచ్చినట్లుంది, "ఒరే చైర్మనూ—వాడికి లేకపోతే మానె. నీకైనా ఉండొద్దురా బుద్ధి ! ఆ విషయం తేలిస్తే ఈ మొహాలతో ఎందుక్కూర్చుంటామురా—" అనడి

సభా మర్యాదను అతిక్రమించటం మినహా మరొకటి కానేరదు. చైర్మనుల వారిని 'బుద్ధి' లేదా అని అడగటం ఖండింప తగినది" అంటూ వాపోయాను.

"ఏడ్చావ్‌లే కానీ—తొందరగా కానివ్వు. లేకపోతే, తిన్న టిఫిన్ కాస్తా అరిగిపోయి, మేము కాస్తా ఇళ్లకు వెళ్లిపోతాం" అని హెచ్చరించాడు ఆచార్యులు.

నేను ఒక నిమిషం కళ్లు మూసుకు ఊరుకున్నాను. సమావేశం బలవంతంగా వాయిదా పడుతుందేమోనని ఆదుర్దాగా చూచాడు, రంగం. తర్వాత మళ్లీ మొదలెట్టాను.

"చైర్మన్‌కు అవమానకరంగా మాట్లాడిన సభ్యుల్ని క్షమిస్తూ—"

మధ్యలోనే అడ్డు తగిలాడు రమేష్. "వర్రేయ్ ఆ కూత కూశావంటే పళ్లు ఎక్కాలగొస్తాను. ఏదో సహాయం కావాలని ప్రార్థిస్తే పోనీకదా అని జాలిపడి మేమొస్తే .... "

"సరేలేరా ఇంతకూ అసలు విషయం చెప్పనే లేదు." ఆచార్యులు పెద్ద గొంతుతో ప్రశ్నించాడు. వాడి కిట్లా జవాబిచ్చాను :

"మన రంగం ఓ అందాల తారను ప్రేమించాడు. ఇంతవరకూ చూపుల ఘట్టం పూర్తయింది. ఇహ వాళ్లిద్దరకూ పరిచయం కల్గించే భారం మనది. దానికి నేనో పథకం తయారు చేశాను. దాని ప్రకారం వాడికి మన సహాయం అందిపోవాలి. మీరేమంటారు ? మీరేమన్నా చెప్పదల్చుకున్నారా ?"

"ఓ నిరభ్యంతరంగా. అబ్బే. మేం చెప్పేదేముంది" అన్నారు అందరూ ఏకకంఠంతో.

నేను నిర్దేశించిన పథకాన్ని వారి కెరుక పరిచాను. అందరూ అంగీకరించారు. అయినా, నన్ను అభినందించినవా డొక్కడూ లేడు. వారి మనస్సుల్లో ఏముందో గాని

మర్నాడు ....

సీసాలో మిగిలిన బ్రిల్‌క్రీమ్ నంతా పట్టించేసి తల దువ్వుకున్నాడు. ట్వీడ్ సూటూ, అలవాటు లేని నెక్ టై. ఓహ్! ఏం చెప్పను — పెళ్లిచూపుల కెళ్తున్నట్టే తయారైనాడు.

మేమంతా మాసిన గుడ్డలు వేసుకెళ్లాం. ఏం చేసినా మా రంగనాథం కోసమే గదా !

అనుకున్న ప్రకారం ఐదు గంటల ఐదు నిమిషాలకు బస్సెక్కాం. కూర్చోడానికి ఖాళీ లేక, మావాళ్లే యిద్దరు నిల్చున్నారు. ఆ అమ్మాయి స్టాపు (మా ఆఫీసు స్టాపే) దగ్గరపడుతుంటే రంగం నాచెవిలో చెప్పాడు. "ఒరేయ్. నా గుండెల్లో రొద బయలుదేరిందిరా. ఎలారా ?"

"ఏం ఫర్వాలేదు. అలాగే కూర్చో. చెప్పినదంతా మెషిన్ వలె చేసెయ్యి. నీ ప్రేమ జయించాలంటే, నీ ఆశయం జయించాలంటే నువ్వీ మాత్రం చెయ్యక తప్పదు. ధైర్యాన్ని కూడ గట్టుకో" అని సలహా యిచ్చాను.

బస్సాగగానే, అమ్మాయి లోపల కొచ్చింది.

భర్త—ఇదుగో నేను బయటికి వెళ్ళుతున్నాను. నాకోసం రామయ్యగారుకనుక వస్తే సాయంకాలం ఆరుగంటలకు కలుసుకుని మాట్లాడతానని చెప్పు.

భార్య—మరి ఆయన రాకపోతే ఏమి చెప్పమంటారు?

కటవర్తి ప్రసాదరావు (హైదాబాద్)

"నా ప్రాణాలను సైతం పోగొట్టుకుంటాను కానీ, ఆ అమ్మాయిని వదలబోనురా." ఒక్కటే మాటలో తేల్చిపారేశాడు.

మర్నాడు ......

తన ఆఫీసు పని ముగియగానే, నా సెక్షన్ కొచ్చి పిలిచాడు. వరండాలో కెళ్లాం.

"వరేయ్, మధూ ! ప్రేమ పాఠాలకు నువ్వింత కాలం నాకు గురువుగా ఉన్నావా, ఈరోజునుంచి నీ గాలి సోకి నేనో గురువునై పోతున్నాను అమాంతంగా.

"ఆ అమ్మాయిని కలుసుకోడానికి—భలే అయిడియా తట్టిందిరా ఉదయం కాఫీ త్రాగేప్పుడు" అన్నాడు.

నా కర్థంకాలేదు. "కలుసుకుంటావా ! ఎలా ?"

"డిటెక్షన్ చేసి ఇల్లు తెలుసుకుంటా. నా అయిడియాను ఉపయోగిస్తా. ఫలితం దక్కుతుం దన్న నమ్మకం నాకు బాగా ఉంది. ఆ అమ్మాయి ముందు నా హృదయపు లోతుల్లో పాతుకుపోయిన ప్రచండకవిత్వావేశజ్వాలలను మేల్కొలిపిస్తా ప్రేమభిక్ష పెట్టమని ప్రాధేయపడతాను—"

"ఒరేయ్—కొంచెంసేపు ఆగరా. ఇంకా ఒక ఫైలు మిగిలిపోయింది. దాని సంగతి కూడా చూసి వచ్చేస్తా" అంటూ లోపలకు వెళ్లబోయాను. నా భుజాల్ని పట్టుకుని ఆపాడు.

"మధూ ! ఈ శని ఎప్పుడూ వుండేదేలేరా. నాతో వచ్చెయ్. పనుంది." నేను వాడి పట్టు విడిపించుకున్నాను, బతిమాలా.

"నువ్వెన్నయినా చేస్తావ్. నీకేం కొదువ— బ్యాంకు ఇనస్పెక్టెర్లో కావలసినంత మూలుగు తోంది. ఆ ఫైలు యివ్వాళ పంపించెయ్యకపోతే నాకు తిట్లూ తప్పవు—నీపుణ్యమా అంటూ వస్తే గిస్తే పూష్మింగూ తప్పదు !"

వాడేకళనున్నాడో వదిలిపెట్టాడు. జేబులోంచి ఓ కలం తీసి నాకు చూపించాడు. "దీంతోనేరా నా అయిడియా ! ఇదిగో—సరిగ్గా ఓ అరగంటకు బయలుదేరు. బస్సెక్కి, ఇక్కడకు సరిగ్గా ఆరో స్టాపులో దిగు. వీధి గుర్తుకోసం రెండే ధమ్ములు పీల్చిన మన బ్రాండ్ సిగరెట్టును ఆ స్టాపులో పడేస్తా. ఆ సిగరెట్టు చూపిన దిక్కుకురా. అక్కడక్కడా దారిలో చాక్లెట్‌చుట్టే కాగితాలు పడేస్తాలే. ఆ అమ్మాయి యింటిముందు పూర్తి సిగరెట్టు చివర్న కాల్చి ఆర్పి పారేస్తాను.

"నాకేమన్నా అపాయం జరిగితేనా నీకు ఆ గుర్తులు అవసరం. తప్పకుండా రావాలిసుమా !" నేను తలూపగానే వాడు సంతోషంగా వెళ్లిపోయాడు.

నేను ఫైలు చూస్తున్నంతసేపూ—ఆ ఫైల్లో ఫైటింగ్ సీనులే నిండుగా కనిపిస్తున్నాయి. స్టంటు సినిమాల్లో లాగ నలుగురు విలన్‌లు కలిసి రంగాన్ని కొడుతున్నట్లుగా కన్పిస్తోంది.

ఎలాగో కష్టపడి, పది నిమిషాల్లో ఫైలును పూర్తిచేశాను.

బస్సెక్కి ఆరో స్టాపులో దిగాను. రంగం అన్నట్లుగానే మా సిగరెట్టు కన్పించింది. అది చూపిన దిక్కుకు పయన మయ్యాను.

చాకలెట్ కాగితాలు కనిపించాయి. వాటి నాధా








తంగా తీసుకుని వెళ్తున్నాను. కొంతసేపటికి వెతగ్గా వెతగ్గా ఒకచోట కొంచెం కాల్చిన పూర్తి సిగరెట్టు కన్పించింది. ఎగిరి గంతేశాను దాన్ని చూడగానే.

సిగరెట్టు వెనుక నున్నది రెండంతస్థుల భవనం. వీధి తలుపు మూసివుంది.


# డిటెక్టివ్

వీధంతా కలియజూశాను. రంగం కన్పించలేదు. ఏమైనట్టు వాడు ?




ఆంధ్రప్రదేశ్ ఏజంట్లు: సీతారామ జనరల్ స్టోర్సు ఏజన్సీస్, విజయవాడ . సికింద్రాబాదు


# రెక్స్ జెల్లీ



కంటికింపైనది..మంచిరుచియైనది..చాలమంచిది!

ఇది రుచికరమైన పళ్లరుచిగల ఫలాహారము, దీనిని తయారుచేయుట ఎంతో సులభం. రెక్స్ జెల్లీ క్రిస్టల్స్ నీళ్లలో కరగనిచ్చి కుదురుకోనీయండి. అంతే.

ఇది సులువుగా జీర్ణమగునది, పుష్టికరమైనది, కుటుంబమందరికీ ప్రీతైనది. వ్యాధి నుండి కోలుకొను వారికి దివ్యమైనది కూడాను. రెక్స్ జెల్లీ క్రిస్టల్స్ 6 మవాసనైన రుచులలో లభించుచున్నవి: రాస్ బెర్రీ, స్ట్రాబెర్రీ, లెమన్, పైనాపిల్, ఆరెంజ్, చెర్రి.




కార్న్ ప్రాడక్ట్స్ కొ., (ఇండియా) ప్రయివేట్ లి.,
భారతదేశంలో ఏజెంట్లు: ప్యారి అండ్ కొ. లిమిటెడ్

ఆ ఇంట్లోంచి ఏవో శబ్దాలు విన్పిస్తున్నాయి. ఎందుకో వినాలనిపించింది. ఎవరూ గమనించకుండా గోడవారగా నిల్చుని చెవులు నిక్కబొడిచి విన్నాను. అనుమానం తీర్చుకోవడం ఎందుకైనా మంచిదని, 'డబ్ డబ్—హూప్ ఆఫ్' శబ్దాలు విన్పించాయి. స్పష్టంగా.

ఎవరో మూలుగుతున్న ట్లనిపించింది. నా అనుమానం నిజమేనేమో!—

నేను చెప్తే విన్నాడా ? వచ్చి వచ్చి ఈ రాక్షసుల చేతుల్లో చిక్కుకున్నాడు—అమ్మ బాబోయ్. ఎవరో "ఇంకా గట్టిగా .... కణత క్రిందుగా .... పొట్టలో .... కొట్టూ, బుగ్గమీద ...." అని చెప్పి మరీ కొట్టిస్తున్నారు. మావాడు అరవనైనా అరవటంలేదు. గొంతు పూడిపోయి ఉంటుంది. నే నిలా ఆలస్యం చేస్తే కొట్టి చంపేస్తా రనిపించింది.

చెప్పులు తీసి 'రన్నింగ్ రేసుకు' సిద్ధపడి గుండె నిమురుకున్నాను. పోబోతున్న రంగం ప్రాణాన్ని కాపాడా లనుకున్నాను.

ధైర్యంచేసి తలుపు కొట్టాను. మళ్లీ కొట్టాను తలుపు తెరుచుకుంది, మరో నిమిషానికి. నా కళ్ళు గిర్రున తిరిగాయి—ఆ మద్రాసు బాక్సింగ్ విలన్ తలుపు తెరిచినవాడు. వాడికి వళ్లంతా చెమటలు. కళ్లు ఎర్రగా ఉబ్బి ఉన్నాయి.

నా వళ్ళు నిలువునా వణికిపోయింది. నిల్చోలేకపోయాను.

"ఎవరు కావాలి?" కోపంగా అడిగాడు.

అంతే. చెప్పు లక్కడే వదిలేసి పరుగు తీసాను. (మైలు రేసులో మా కాలేజీ ఛాంపియన్‌ను) అదృష్టవశాత్తు అదిప్పుడు పనికివచ్చింది. అయిదు నిమిషాల్లో అరమైలు దూరంలో ఉన్న పబ్లిక్ టెలిఫోన్‌బూతును చేరుకున్నా. వెనక్కు చూశా. అతగాడేమన్నా వెంటపడి వస్తున్నాడేమో నని. లేదు.

గబగబా నెంబరు చెప్పాను. కనెక్షన్ వెంటనే దొరికింది. రంగం నాన్నగారితో ఎలా చెప్పాలో, ఏం చెప్పాలో, ఏం చెప్పకూడదో ఏమీ తెలియక—అన్నీ చెప్పేశాను. కళ్లంబడి నీళ్లు కారాయి.

"మీరు వెంకటేశన్ వీధిలోని పదో నెంబరు ఇల్లు .... దాంట్లోనే మన రంగం చావు బ్రతుకుల్లో ఉన్నాడు. వాడ్ని చావగొడ్తున్నారండీ— అవన్నీ తర్వాత చెప్తానుగానీ, ముందు మీరు వెంటనే రావాలి .... లేకపోతే రంగం మన కిక మిగలడు."

ఫోన్ పెట్టేసి, మళ్లీ వెనక్కు పరుగెట్టాను. ఆవీధి మొదట్లో (చాటుగా) మూడు నిమిషాలైందో లేదో ఓ టాక్సీ జోరుగా వచ్చి నా ప్రక్క నాగింది. నే నెక్కగానే బయలుదేరి మరో నిమిషానికి, పదోనెంబరు ఇంటిముం దున్నాం.

రంగం తల్లిదండ్రులు నా కన్నీటిని చూసి మరీ డీలా అయిపోయారు. 'ఎందుకు కొడ్తున్నార' నడిగిం దావిడ, గుడ్ల నీరు గ్రుక్కుకుంటూ. 'ఆ... ఆ .... కొడ్తారు. రాస్కెల్స్! వాళ్ల అంతు తేలుస్తాను'. మీసం మెలివేస్తూ, తలుపుమీద చేతి కర్రతో దబదబ బాదారు రంగం తండ్రిగారు.

తలుపు వెంటనే తెరుచుకుంది. ఇందాకటి

విలనే ! రంగం తండ్రి గబగబా లోపలకు నడిచారు. రంగం తల్లి కూడా ఆయన వెనుకనే లోపల కెళ్ళారు.

జేబులోంచి పిస్టల్ పైకి తీస్తూ, రంగం తండ్రి గదంతా కలియజూశాడు. "ఏడీ మావాడు? ఏంచేశారు—చెప్పండి. లేకపోతే కాల్చిపారేస్తాను. మీ అంతు చూస్తాను .... "

కుర్చీలో కూర్చొనివున్న ఓ మధ్య వయస్కుడు కంగారుగా లేచి నిల్చున్నాడు .... "ఎవరు మీరు .... ఏమిటిది .... మీవా దేమిటీ .... మేము చెయ్యడ మేమిటీ—"

చెప్పి కొట్టించింది ఆయన గొంతే. ఏమీ తెలియని నంగనాచిలా మాట్లాడుతున్నాడు !

"ఒక్కగా నొక్క కొడుకు ! నా బాబును నా కిచ్చెయ్యండి—మీ కెంతైనాపుణ్య ముంటుంది." బ్రతిమాలింది రంగం తల్లి.

ఆమెను చూస్తే నాకు దుఃఖం ఆగలేదు. కళ్ల నీళ్లు బొటబొటా కారిపోయాయి.

ఆ మధ్య వయస్కుడు చేతులు జోడించి నమస్కారం పెట్టాడు. "మీరేదో పొరబడినట్లున్నారు .... అస లేమిటి జరిగిందో సావధానంగా కూర్చుని చెప్పండి—" అన్నాడు.

ఆ బాక్సింగ్ విలన్ నా దగ్గరకు రావడం చూసి, హాల్లోకి నడిచాను భయంకొద్దీ.

అంతే. నిర్ఘాంతపోయాను.

హాలునిండా బాక్సింగ్ నేర్చుకునే పరికరాలున్నాయి. దూలానికి రెండు ఇసుక మూటలు వ్రేలాడు తున్నాయి. ఒక మూలగా గడ్డితో చేసిన మనిషి బొమ్మ నిల్చుని వుంది ......

ఇందాక నేను విన్నది ఆ బొమ్మ తాపులు తినడమే నన్నమాట. నా తెలివితక్కువ తనాన్ని నిందించుకున్నాను.

రంగం తండ్రిగారి చెవులో జరిగినదంతా చెప్పాను. ఆయన పగలబడి నవ్వారు. ఆయన భార్య కూడా అసలు విషయం తెలుసుకుని, చిరునవ్వు నవ్వుకుంది. నా వంక చూసి. నేను తల దించుకున్నాను.

ఆ బాక్సరుకూ, ఆ మధ్య వయస్కునికీ గాడంగా క్షమాపణలు చెప్పుకున్నాక వీధిలో కొచ్చాను.

రంగం తల్లిదండ్రులు కూడా ఇంకో నిమిషానికల్లా వెలుపల కొచ్చారు. అన్ని విషయాలూ విపులంగా చెప్పాను రంగం తండ్రిగారికి.

"ఏమోయ్ మధూ ! ఇన్ని రోజులనుంచీ మా వాడు పడే బాధ తెలుసుండి కూడా నా తో ఎందుకు చెప్పలేదోయ్."

"ఆ అమ్మాయిదీ పక్కిల్లేట. పదండి" అన్నా రాయన.

అంతా ఆ ఇంట్లో కెళ్లాము. ఆ అమ్మాయి తల్లిదండ్రులతో పరిచయా లయినాక, మర్యాదలు జరిగాక, నేను పోర్టికోలో కొచ్చాను రంగం గొంతు విన్పించినట్లుంటే.

గేటు దగ్గర రంగం, ఆ అమ్మాయి మాట్లాడుకుంటున్నారు. "మీరు బస్సు దిగగానే నన్నడిగితే చెప్పేసేదాన్ని. ఇంతదూరం శ్రమపడి వచ్చారు."

"శ్రమ ఏమిటిలెండి. కొత్త పెన్ను. ఎవరో—ఎంత మోజుపడి కొనుక్కున్నారో !—పాపం."

"మీరు '—' ఆఫీసులో గదండీ పని జేస్తున్నారు ?"

"అవునండి. మీరు శ్రమ అనుకోకపోతే, ఓ గ్లాసెడు మంచినీ ళ్లిస్తారూ !—"

ఓరి !— వీడి ధైర్యం మండిపోనూ ! ఎంతగా మారిపోయాడు — అంకెళ్లు నొక్కుకున్నాను. పెన్నుతో ఇదా వీడి అయిడియా ....

"రండి—లోపలకు. ఫర్వాలేదు. కుక్కలూ, పిల్లులూ మా ఇంట్లో లేవు. అవ్వంటే మా నాన్న గారికి ఇష్టం ఉండదు—"

"మీపే రేమిటండి ?"

"లక్ష్మి."

"ఉత్తి లక్ష్మేనాండి—ముందూ వెనుకా ఇంకేమన్నా .... "

"అబ్బే. ఏమీలేవండి." ఇద్దరూ గలగలా నవ్వుకున్నారు.

పోర్టికోలో ఉన్న నన్ను జూసి 'ఎవరు కావాలండి' అనడిగింది ఆ అమ్మాయి. నన్ను జూసి నిర్ఘాంతపోయాడు రంగం.

'మీ నాన్నగారితో పనుంది' అన్నా నవ్వుతూ.

"లక్ష్మీ" అని కేకేశారు లోపల్నుంచి. ఆ అమ్మాయి రంగనాథంకేసి చూస్తూ లోపలకు నడిచింది.

"ఎవరితోనమ్మా మాట్లాడుతున్నావ్ ?"— లక్ష్మి తండ్రి.

"ఎవరో నాన్నా—బస్సులో నేను కూర్చున్న సీట్లో కన్పించిన ఓ పైలెట్ పెన్ను నా దనుకుని ఇంతదూరం శ్రమపడి తీసుకొచ్చి ఇవ్వబోయాడు—ఆయనకు మంచినీళ్లు .... "

రంగం తల్లిదండ్రులను చూసి ఆగిపోయింది.

"ఇదేనండి మా అమ్మాయి. పేరు లక్ష్మి."

లక్ష్మి తల్లిగారు 'పోయి, ఆయనకు మంచినీ ళ్లివ్వు. లోపలకు రమ్మను' అని చెప్పింది. లక్ష్మి లోపల కెళ్లింది, మంచినీళ్లకోసం.

"ఒరేయ్—సిగరెట్టు గుర్తుగా నువ్వు వదిలేసి వెళ్లావా !—అది కాస్తా పక్కింటి గుమ్మంలోకి కొట్టుకుపోయింది. ఆ బాక్సర్ లక్ష్మికి వరసకి అన్నగా రవుతాడుట.

నాన్నా, అమ్మా లోపలున్నారు. మీ పెళ్లి విషయమే మాట్లాడుతున్నారు .... " అని చెప్పానో లేదో, ఎగిరి గంతేసి—నన్ను కావిలించుకుని గిరగిరా త్రిప్పాడు.

లక్ష్మి మంచినీ ళ్లిచ్చింది. రంగనాధానికి నన్ను పరిచయంచేశాడుఆమెకు.ముగ్గురంలోపలకు వెళ్లాం.

"ఒరేయ్—నువ్వెక్కడ్నుంచి వూడిపడ్డావురా."

రంగం తండ్రిగారు ఆశ్చర్యపోయారు. రంగం చిరునవ్వుతో సమాధాన మిచ్చాడు.

"వాడేనండీ మా అబ్బాయి. పేరురంగనాథరావు."

ఆ అమ్మాయి కిదేమీ అర్థం కాలేదు. తల్లి చాటుకు నడిచింది.

"వరేయ్, మధూ ! తిన్న చాక్లెట్లన్నీ కడుపులో పేరుకుపోయిన ట్లున్నాయిరా .... "

పొట్ట పట్టుకుంటూ నాతో చెప్పాడు. రంగనాథం.

"అవునా మరి. అన్నీ నువ్వే తినేస్తే—ఆ అమ్మాయికీ, నాక్కూడా లేకుండా తినేస్తే పేరుకు పోవూ ! వేడివేడి 'ఆమ్లెట్' తింటే అవే కరిగిపోతాయిలేరా. భయపడకు."

అని ధైర్యం చెప్పాను కొత్తరకం 'డిక్టేటర్ లవ్' (?) లో విజయదుందుభి మ్రోగించిన మా రంగనాధానికి. ★


ఆంధ్రప్రదేశ్ పంచాయితీసమితుల జిల్లాపరిషత్తుల చట్టం
తెలుగుప్రతి వెల రూ 2-75 న. పై.
యింగ్లీషుప్రతి వెల రు 3-50 న. పై.
పోస్టేజి అదనం
శ్రీ నుసర్ల కృష్ణమూర్తిరావు,
అడ్వకేటు, రామారావుపేట, కాకినాడ.

# తరచుగా మూత్రవిసర్జన

తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైన చిహ్నము. శరీరాన్ని గుల్ల చేయడమేకాకుండా ఈవ్యాధి, తనబంధంలో చిక్కినవారిని అరోజు కారోజు మృత్యువుకు ఆసన్నునిచేయును. ప్రథమదశలో శారీరక మానసిక శ్రమలకు యిచ్ఛగించకుండుట, నడుములో నొప్పి, చూపుమాంద్యము, తొడల్లో తిమ్మిరి, నరముల బలహీనతతో యీ వ్యాధి పొడచూపును. పై లక్షణములతో కూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో, అధికదాహం, ఆకలి, గొంతు నోరు యెండుట, దురదలు, కాళ్ళలో పగుళ్లు, తూకం తగ్గడం, శరీరమంతా పోట్లు, కీళ్ళ నొప్పులు, కంటిపొరలు, క్షయ, గడ్డలు, రాచపుండ్లు, ఇట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు యెన్నో సంభవింపవచ్చును.

"వీనస్ ఛారమ్" మాత్రలు వాడి అనేక వేలమంది తమబాధలనుండినివారణపొంది మృత్యుకరాళముసుండి రక్షింపబడిరి. "వీనస్ ఛారమ్" శాస్త్రీయ పద్ధతులమీద ప్రాచీన యునానీ వైద్యవిధానం ప్రకారం అమూల్య ఓషధుల శాకపదార్థముల,స్వాభావిక క్షారముల సారముతో తయారైనవి. "అమిత దాహముతగ్గి... పలుమారు మూత్రవిసర్జనచేయు అవసరము 2 లేక 3 రోజులలోనే మీకు చాలాభాగము నివారణయగును. కొద్ది రోజులలోనే మీకు సగానికిపైగా స్వస్థత చేకూరిన ట్లనిపించును. "వీనస్ ఛారమ్"కొద్దివ్యయముతోసుఖముగా, తేలికగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేక పథ్యము లేదు. నిరాహారముతోనుండే అవసరంలేదు. రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై ఇదివరకటికంటే ఎక్కువ రకాల ఆహారపదార్థములు తీసికొనవచ్చును. వివరములుగల ఇంగ్లీషుకరపత్రములు అడిగినవారికి ఉచితముగా పంపబడును.

ధర : 50 మాత్రల సీసా రు. 6-75. ప్యాకింగు పోస్టేజి ఉచితము. లభించు స్థలము :

Venus Research Laboratory (A. P. W)
P. O Box No. 587,. Calcutta.